సాక్షి ప్రకాశం

గురువారం । 2 । మే । 2024



అన్ని వర్గాల మద్దతు జగన్‌కే

రాష్ట్రంలో అన్ని వర్గాల మద్దతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే అని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మద్దిపాడు మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

- 8లో..



బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ టీడీపీ

టీడీపీ ఆవిర్భావం నుంచి బ్రాహ్మణ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని ఏపీ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
46/30

వాతావరణం

ఎండ తీవ్రత పెరుగుతుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

బధిరుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


ఒంగోలు: ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి మొదలు 10వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ టి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ ఉందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారు పాఠశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. 1వ తరగతిలో చేరేందుకు 6 సంవత్సరాల నుంచి 8 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. బదిలీ సర్టిఫికెట్‌పై అన్ని తరగతులకు ప్రవేశం ఉందన్నారు. అయితే వినికిడి లోపం ఉన్నట్లు సదరం సర్టిఫికెట్, పాఠశాల బదిలీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్ మొదటి పేజీ జెరాక్స్ కాపీతో తమ పాఠశాలలో సంప్రదించాలన్నారు. ఉచిత విద్య, హాస్టల్, భోజనంతోపాటు ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సదుపాయాలు ఉచితంగా కల్పిస్తారన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. జూన్ 11వ తేదీలోగా ఆసక్తిగల బధిర (మూగ, చెవిటి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్ నంబర్లు 90008 72305 లేదా 9441943071 లను సంప్రదించాలన్నారు.

ఎక్సైజ్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- టోల్ ఫ్రీ నంబర్: 08592 222275

ఒంగోలు సబర్బన్: జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం భవన్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్(ఈఎస్) కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఈఎస్ టి.శౌరి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో సార్వత్రిక ఎన్నికలు–2024 లను పురస్కరించుకొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబరు: 08592 222275 కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై 17 కేసులు నమోదు చేశామన్నారు. అలాంటి వారి వద్ద నుంచి 7.2 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.

'యమ అర్జంటుగా టీడీపీ అధికారంలోకి వచ్చేయాలి' అని పగటి కలలు కంటున్నారు మార్కాపురం టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి. వరుస ఓటముల రూపంలో వెంటాడుతున్న 'హిమ్' పాపాన్ని కడిగేసుకోవడానికి కందుల పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు. 2014లో ప్రజలు తిరస్కరించారన్న బాధ కన్నా టీడీపీ అధికారంలోకి వచ్చిన సంతోషమే 'కందుల' కన్నుల్లో అధికంగా కనిపించింది. చంద్రబాబు చేతిలో అధికార దండమున్న ఆ ఐదేళ్లు మార్కాపురం నియోజకవర్గంలో నారాయణుడితో సహా పచ్చ చొక్కాలు చెలరేగాయి. ప్రజా సేవ చేయాలనే ఆలోచనకు నీళ్లొదిలేసి పదవీ కాంక్ష.. డబ్బు సంపాదించాలనే వాంఛతోనే 'కందుల' రాజకీయాలు చేస్తున్నాడన్న చర్చ జోరుగా సాగుతోంది. - సాక్షి నెట్‌వర్క్



నారాయణుడి. ధన వాంఛ..!

ఎమోషనల్ బ్లాక్ మెయిలర్..

తన ప్రసంగాన్ని రక్తి కట్టించాలనుకున్నాడో.. పక్కనే ఉన్న బాస్ చంద్రబాబును మెప్పించాలనుకున్నాడో తెలియదుగానీ మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు మాత్రం ఆయన పదవీ కాంక్షను చెప్పకనే చెప్పాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం వచ్చిన చంద్రబాబు సమక్షంలో ''ఇవే నా చివరి ఎన్నికలు, ఏదైనా తేడా జరిగితే నా శవాన్ని చూడాల్సి వస్తుంది'' అని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్‌కు దిగడం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. గెలుపుపై నమ్మకం సడలడంతోనే కందుల ఈ తరహా వ్యాఖ్యలు చేశారని రాజకీయ విమర్శకులు భావిస్తున్నారు.

నీరు–చెట్టు అవినీతిలో ఎల్లో గ్యాంగ్‌కు మొదటి ర్యాంకు

భూగర్భ జలాలు పెంపొందించేందుకు టీడీపీ జమానాలో చేపట్టిన నీరు–చెట్టు పథకం ఆ పార్టీ నాయకులు, సానుభూతిపరులైన కాంట్రాక్టర్ల జేబులు నింపింది. జిల్లాలో చేపట్టిన పనుల్లో అత్యధికంగా అవినీతికి పాల్పడింది ఎవరూ అంటే అన్ని వేళ్లూ మార్కాపురం టీడీపీ నేతల వైపే చూపాయి. కేటాయించిన పనుల్లో పావు వంతు కూడా సక్రమంగా చేపట్టకుండా విడతల వారీగా బిల్లులు పెట్టి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పచ్చ చొక్కాలు దిగమింగాయి. మార్కాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు కలిపి నీరు–చెట్టు కింద 593 పనులకు గాను రూ.40.36 కోట్లు కేటాయించగా రూ.30 కోట్లకు పైగా ప్రజా ధనం టీడీపీ నేతల జేబుల్లోకే చేరింది. తర్లుపాడు మండలం కేతగుడిపిలో వాటర్‌షెడ్ కింద కుంట పనులు చేయకుండానే రూ.6 లక్షలు, మొక్కలు నాటకుండానే రూ.23 లక్షల బిల్లులను డ్రా చేయడం టీడీపీ నేతల అవినీతికి ఓ నిదర్శనం.



తర్లుపాడు మండలం మంగళకుంటలో ట్యాంపర్ చేసిన భూముల రికార్డు

- ఎలాగైనా సరే పవర్‌లోకి రావాలని కలలుగంటున్న 'కందుల'
- వరుస ఓటములు.. వెంటాడుతున్న 'హిమ్' పాపం
- టీడీపీ జమానాలో పోరంబోకుల అవతారమెత్తిన తెలుగు తమ్ముళ్లు
- యథేచ్ఛగా భూములు కాజేసి రూ.17 కోట్లు వెనకేసుకున్న వైనం
- కబ్జాపర్వానికి అడ్డు తగిలిన వారికి అక్రమ కేసులతో వేధింపులు
- నీరు–చెట్టు మాటున రూ.30 కోట్లు కొల్లగొట్టిన పచ్చ చొక్కాలు

మోసగాళ్లకు మోసగాడు 'కందుల'

కందుల నారాయణరెడ్డి పేరెత్తితేనే 'హిమ్ స్కామ్' బాధితులు తోక తొక్కిన కోడెనాగులా బుసకొడుతున్నారు. 2012–13 మధ్య మార్కాపురం ప్రాంతంలో చెన్నైకి చెందిన 'హిమ్' మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్‌లో పేద ప్రజలు ఆశకుపోయి డబ్బు కట్టారు. నజరానా వస్తుందన్న ఆశతో ఒక్కొక్కరు తమకు తెలిసిన వారితో డబ్బు కట్టించారు. డిపాజిట్లు పెద్ద మొత్తంలో సేకరించిన హిమ్ సంస్థ చివరికి చేతులెత్తేసింది. ప్రజల వద్ద నుంచి వసూలు చేసిన నగదును మార్కాపురంలోని వివిధ ప్రాంతాల్లో ఆ సంస్థ ఏజెంట్ల వద్ద దాచిపెట్టారు. ఆ విషయం తెలుసుకున్న కందుల నారాయణరెడ్డి తన అనుచరులను పురమాయించి ఆ డబ్బు కాజేశాడన్న ఆరోపణలు అప్పట్లో పెను సంచలనంగా మారాయి. హిమ్ బాధితులు పోలీసు కేసులు పెట్టారు. అయితే ఆ సమయంలో సీఎంగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి..చంద్రబాబుతో అంటకాగుతుండటంతో హిమ్ కేసును కందుల మాఫీ చేయించుకున్నట్లు విమర్శలున్నాయి. 2014, 2019 ఎన్నికల్లో కందుల ఓటమికి ఆయన సాగించిన అవినీతి దందానే కారణమన్న చర్చ నేటికీ నడుస్తోంది.

విచక్షణ మరిచి భూ భక్షణ

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సామెతను టీడీపీ నేతలు ఆచరణలో పెట్టారు. మార్కాపురంలో టీడీపీ ఓడితేనేం రాష్ట్రంలో అధికారంలో ఉంది మనమే అన్న అహంతో బరితెగించారు. యథేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి, అధికారులను బెదిరించి ఆక్రమిత భూములకు పట్టాలు పుట్టించారు. తద్వారా మార్కాపురం నియోజకవర్గంలో సుమారు రూ.17 కోట్ల విలువైన భూమి పచ్చ గద్దల పరమైంది.



కొనకనమిట్ల : చినారికట్లలో టీడీపీ నేత ఆక్రమించిన కొండ పోరంబోకు భూమి (ఫైల్)

- మార్కాపురం మండలంలోని గోగులదిన్నె గ్రామంలో రూ.10 కోట్ల విలువైన 70 ఎకరాల వాగు పోరంబోకు భూమిని టీడీపీ నేతలు ఆక్రమించారు. సుంకేసుల నిర్వాసితుల కాలనీని ఆనుకుని ఉండే ఈ భూములు ప్రస్తుతం భారీ ధర పలుకుతున్నాయి.
- కొనకనమిట్ల మండలం చినారికట్లలో పశువుల మేత భూమి 10 ఎకరాలను నాలుగేళ్ల క్రితం గ్రామ టీడీపీ నాయకుడు బాలయ్య కుటుంబం ఆక్రమించుకుంది. ఈ భూమి భూమి విలువ సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా.
- తర్లుపాడులో మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో 15.20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేత విఫలయత్నం చేశాడు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో ఆ స్థలంలో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేశారు. మంగళకుంట, రాగసముద్రం, కేతగుడిపి, గొల్లపల్లి గ్రామాల్లో 450 ఎకరాల ప్రభుత్వ భూమిని 'కందుల' ఒత్తిడితో అక్రమంగా ఆన్‌లైన్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక విచారణ చేపట్టి బాధ్యులపై కేసులు నమోదు చేశారు. జంగంరెడ్డిపల్లె, కలుజువ్వలపాడు రెవెన్యూలో జాతీయ రహదారి పక్కన ఉన్న 130 ఎకరాల భూరికార్డులను బినామీల పేరుతో టాంపరింగ్ చేసి ఆన్‌లైన్ కోసం యత్నించారు. తహసీల్దార్ తిరస్కరించడంతో ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు.
- పొదిలిలో దేవదాయ భూములు 6.92 ఎకరాలను కన్వర్షన్ చేసి, టైలర్స్ కాలనీ ఏర్పాటు చేసి పేదలకు పట్టాలు ఇవ్వగా మిగిలిన ప్లాట్లను టీడీపీ నాయకులు దర్జాగా ఆక్రమించి సొమ్ము చేసుకున్నారు.



తర్లుపాడు : జంగంరెడ్డిపల్లెలో టీడీపీ నేతలు రికార్డ్ ట్యాంపర్ చేసిన పశువుల బీడు (ఫైల్)

అధికార దర్పం

కింద పడినా పైచేయి తమదేనన్న ధోరణితో టీడీపీ జమానాలో ఆ పార్టీ నేతలు అధికార దర్పం ప్రదర్శించారు. పేద ప్రజలకు కాకుండా పచ్చ చొక్కాలకే పనులు చేయాలని అధికారులకు హుకుం జారీ చేయడం, మాట వినని అధికారులను శంకరగిరి మాన్యాలు పట్టించడం అప్పట్లో చర్చనీయాంశమైంది. పొదిలి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ టేబుల్‌పై టీడీపీ నేత యర్రం వెంకటేశ్వరరెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేసి వేడుకలు చేసుకోవడం.. కందుల సుబ్బారెడ్డి అనే నాయకుడు ఏకంగా ఎంపీడీఓ చైర్‌లో కూర్చుని ఉద్యోగులకు ఆజ్ఞలివ్వడంపై తీవ్ర స్థాయిలో విమర్శలొచ్చాయి. పొదిలి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శిలా ఫలకాన్ని అందరి ముందే ధ్వంసం చేసి దౌర్జన్యానికి దిగారు.

ప్రతి ఇంట్లో సంక్షేమం విరజిల్లాలి



రోడ్డు షోలో పాల్గొన్న జనం



బాలినేనిని క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరిస్తున్న ప్రజలు

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- రంగాయపాలెం, రాజుపాలెం, ఈతముక్కల గ్రామాల్లో రోడ్‌షో

కొత్తపట్నం: ప్రతి ఇంటిలో సంక్షేమ సంతోషాలు విరజిల్లాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగాయపాలెం, రాజుపాలెం, ఈతముక్కల గ్రామాల్లో బుధవారం రోడ్‌షో నిర్వహించారు. ప్రజలు అడుగడుగునా హారతులిచ్చి, గుమ్మడికాయలతో దిష్టితీశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వైఎస్సార్ సీపీ జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పిల్లలు విద్యావంతులై ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలందరికీ ఉచిత వైద్యం అందుతోందన్నారు. ముందుగా రంగాయపాలెం గ్రామంలో ఉన్న క్రాంతి నగర్‌ను సందర్శించి రాములవారి గుడిలో పూజలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, వలసపాలెం, ముస్లిం కాలనీలో రోడ్‌షో నిర్వహించారు. మసీదులో ముస్లింలు సన్మానించారు. రాజుపాలెంలో ప్రారంభమైన రోడ్డుషో యాదవ కాలనీ, గమళ్లపాలెం, రెడ్డిపాలెం మీదుగా సాగింది. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈతముక్కలలో ప్రకాశం యానాది కాలనీ, సంజీవయ్య యానాది కాలనీ, వెంకటేశ్వర యానాది కాలనీ, వీవర్స్ కాలనీ, ఎస్సీ కాలనీ, మత్స్యకార గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, మండల వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు ములకా రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర మత్స్యకార వెల్‌ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాయల సుమతి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉప్పుటూరి కోటేశ్వరరావు, బండారు రుక్మిణమ్మ, సర్పంచ్‌లు గాలి స్వరూప, కొండూరి పోలమ్మ, మేడికొండ సునీత, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, ద్వారం మురళి, గాలి ముసలారెడ్డి, వలి, కొండూరి గోవింద్, మార్తూరి చక్రారెడ్డి, ఊడా సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, అడిగోపుల లక్ష్మినారాయణ, పుల్లయ్య, హద్దూరి పుల్లమ్మ, కసుకుర్తి శ్రీను, జిలాని తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న పార్టీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పక్కన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పార్టీ నేతలు

3న కనిగిరికి సీఎం జగన్

- పార్టీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి
- పట్టణంలో సాయంత్రం 3 గంటలకు బహిరంగ సభ

కనిగిరి రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన కనిగిరిలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి తెలిపారు. ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం 3 గంటలకు కనిగిరిలో జరిగే బహిరంగ సభలో కనిగిరి నియోజకవర్గ ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభను భారీ ఎత్తున విజయవంతం చేసి మన పార్టీపై, మన నేతపై ఉన్న అభిమానాన్ని చాటి..పార్టీ విజయానికి నిదర్శనంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని ఆరు మండలాల, కనిగిరి మున్సిపాలిటీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులతో ఎంపీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి చర్చించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, డాక్టర్ పెరుగు మురళి, వాసవీ సత్రసముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, ఏఎంసీ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నిప్పుల కొలిమి

- ఉదయం 8 గంటల నుండే మండుతున్న భానుడు
- జిల్లాలో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు

ఒంగోలు అర్బన్: ఒక వైపు ఎన్నికల వేడి... మరో వైపు నిప్పుల కొలిమిలా ఎండ సెగలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మే నెల ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదవుతున్నాయి. బుధవారం మార్కాపురంలో ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రత 46 డిగ్రీలు నమోదైంది. కనిగిరిలో 44 డిగ్రీలు, ఒంగోలులో 42 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు జనాన్ని బెంబేలెత్తించాయి. అత్యల్ప ఉష్ణోగ్రతలు సైతం 31 డిగ్రీల పైనే ఉండటంతో వాతావరణం వేడిగా మారుతోంది. పనులపై బయట తిరుగుతున్న ప్రజలకు పెరుగుతున్న ఎండ తీవ్రత సెగలు తప్పడంలేదు. పైగా వేడి గాలులు వీస్తుండటంతో వడదెబ్బలు తగిలే ప్రమాదం పొంచి ఉంది. ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. అత్యవసర పనులకు సైతం ఎండ సమయంలో బయటకు తిరగాలంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సీజన్ నడుస్తుండటంతో పోటీలో ఉండే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఇంటింటి ప్రచారాల్లో నిమగ్నమవుతున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రావడం మంచిది కాదని అధికార యంత్రాంగం హెచ్చరిస్తోంది.

ఎన్నికల వ్యయంపై మరింత దృష్టి సారించాలి

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్



అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎన్నికల వ్యయ స్పెషల్ అబ్జర్వర్ నీనా నిగమ్

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు చేయకుండా వ్యయంపై మరింత దృష్టి సారించాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్ స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆమె ప్రకాశం భవనంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జిల్లాకు వచ్చిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రోహిత్ ఇండోరా, సాతే సందీప్ ప్రదీప్‌రావు, డ్యూక్ బిశ్వాస్, కన్నయ్య పొద్దార్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై నిరంతరం నిశితంగా పర్యవేక్షించాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. అనుమానిత ఆర్థిక లావాదేవీలను బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల్లో వస్తున్న ప్రకటనలు, పెయిడ్ న్యూస్ ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ పోస్టుల్లో తనిఖీలను ముమ్మరం చేసి ప్రైవేటు వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు డ్రైవరు, కండక్టర్ సీట్లను కూడా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల సమయంలో ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు శాంతియుత వాతావరణం జరిగేలా చూడాలన్నారు.

ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్, ఎస్పీలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. వ్యయ పరిశీలన కోసం ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ, అకౌంటింగ్ బృందాలను, సహాయ వ్యయ పరిశీలకులను నియమించి వారికి సమగ్రమైన శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చును, నిఘా బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం ఇతర వస్తువుల వివరాలను వివరించారు. భద్రతా చర్యలపై ఎస్పీ వివరించారు. సమావేశం అనంతరం ప్రకాశం భవనంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. దీనిలో ఏఎస్పీ నాగేశ్వరరావు, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

త్రిపురాంతకం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకుడు మయూర్ కె మెహత పేర్కొన్నారు. మండలంలోని మిట్టపాలెం, ఒడ్డుపాలెం, ఉమ్మడివరం, వెల్లంపల్లి సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల పరిశీలకులు పర్యటించారు. పోలింగ్ కేంద్రంలలో వసతులు పరిశీలించి స్థానిక అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ, తహసీల్దార్ ప్రసాద్, ఎస్సై సాంబశివయ్య, ఎంఈఓ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐ ముకుంద హరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



మాట్లాడుతున్న ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలు సబర్బన్: ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు స్థానిక పోలీసులు, సిబ్బందితో కలిసి సీఏపీఎఫ్ బలగాలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సూచించారు. ఎన్నికల విధుల నిమిత్తం జిల్లాకు కేటాయించిన సీఏపీఎఫ్ అధికారులతో బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా నైసర్గిక స్వరూపం, భౌగోళిక విస్తీర్ణం, అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గాల సరిహద్దులను ఆయన వివరించారు. ప్రజలంతా ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా భరోసా కల్పిస్తూ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాలన్నారు. పోలీసులను సమన్వయం చేసుకుంటూ అక్రమ మద్యం, నగదు, ప్రలోభాలకు గురిచేసేలా వస్తువులు తరలించకుండా విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈవీఎంలు, వీవీప్యాడ్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద పకడ్బందీగా పహారా కాయాలని చెప్పారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలన్నారు. సమావేశంలో బీఎస్ఎఫ్ కమాండెంట్ కె. హోమేశ్వర సింగ్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డిప్యూటీ కమాండర్ జయకుమార్, ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు, దిశ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ట్రైనీ డీఎస్పీ షేక్ షహబాజ్ పాల్గొన్నారు. అదే విధంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కెప్టెన్ ఎంఏ అయ్యప్పకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు.

అన్ని వర్గాల మద్దతు సీఎం జగన్‌కే



రాచవారిపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న నందిగం సురేష్, మేరుగు నాగార్జున

- బాలకృష్ణ ఎప్పుడైనా హిందూపురం ప్రజలను పట్టించుకున్నాడా
- అసెంబ్లీలో నిద్రపోవడం తప్ప ఆయన ప్రజలకు చేసిన మేలేంటి
- మంత్రి మేరుగు నాగార్జున



బీసీ కులాలకు చెందిన 40 కుటుంబాల వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

మద్దిపాడు: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాల మద్దతు పూర్తిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే ఉందని సంతనూతలపాడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున , ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. మండలంలోని ఘుడియపూడి పునరావాస కాలనీ, నాగన్నపాలెం, రాచవారిపాలెం, కీర్తిపాడు, గాజులపాలెం గ్రామాల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని మాయోపాయాలు పన్నినా ప్రజల మద్దతు సీఎం జగన్‌కు ఉందన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మే పరిస్థితి ప్రజల్లో లేదని, ఆయన వైఖరి ప్రతి ఒక్కరికీ అర్థమైపోయిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో మోదీ బొమ్మ వేయడానికి బీజేపీ సైతం ఒప్పుకోలేదంటే దాని అర్థం మోదీకి కూడా చంద్రబాబు పై నమ్మకం లేదన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మే పరిస్థితి మిత్రపక్షమైన బీజేపీకే లేకపోతే ఇక ప్రజలకు విశ్వాసం ఉంటుందా అంటూ ప్రశ్నించారు. ప్రజల మేలు ఏనాడూ కోరని చంద్రబాబు తనకు, తన అనుయాయులకు లాభం చూసుకుంటూ ప్రజలను నిలువునా ముంచాడన్నారు. ఆయన 2019లో ఇచ్చిన హామీల్లో పది శాతమైనా పూర్తిగా అమలు చేశాడా అని నిలదీశారు. సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థిగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

బాలకృష్ణ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి

మంగళవారం సంతనూతలపాడులో హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై ఛానల్స్ ప్రతినిధులు ప్రశ్నించగా మంత్రి స్పందించారు. సంతనూతలపాడు వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి ఎవరో ఆయనకు తెలుసా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ జరుగుతుంటే నిద్రపోవడానికే వచ్చినట్లు ఆయన ప్రవర్తన ఉంటుంది కానీ ప్రజా సమస్యలపై ఎప్పుడైనా స్పందించారా...అసలు హిందూపూర్ ప్రజలను బాలకృష్ణ ఏనాడైనా పట్టించుకున్నాడా అంటూ ప్రశ్నించారు. కేవలం సినిమా హీరో కాబట్టే చంద్రబాబు.. బాలకృష్ణను ఎన్నికల ప్రచారానికి పంపారని విమర్శించారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, పిట్టల ఆంజనేయులు, తేళ్ల పుల్లారావు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, వెంకటాద్రి, లక్ష్మీనారాయణ, బాలాంజనేయరెడ్డి, మజీద్, గట్టినేని అయ్యన్న, బొమ్మల దేవదాసు, జయమ్మ, ప్రసన్నాంజిరెడ్డి, పైనం శ్రీనివాసరావు, శ్రీరాములు, సర్పంచ్‌లు బొమ్మల రామాంజనేయులు, మల్లీశ్వరి, తిప్పారెడ్డి కోటిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక:

మండలంలోని ఘుడియపూడి పునరావాస కాలనీలో నివాసం ఉంటున్న బీసీ కులాలకు చెందిన 40 కుటుంబాల వారు టీడీపీని వీడి మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో స్థానిక నాయకులు కురిచేటి ఆంజనేయులు, తానికొండ ఏడుకొండలు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ టీడీపీ

- పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికి సీటు ఇవ్వలేదు
- టీడీపీ చర్యలు అనేక మంది బ్రాహ్మణులను బలిగొన్నాయి
- బ్రాహ్మణులంతా మే 13న సత్తా చాటి వైఎస్సార్ సీపీ గెలుపులో ప్రముఖ పాత్ర పోషించాలి
- ఏపీ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్

ఒంగోలు: టీడీపీ ఆవిర్భావం నుంచి బ్రాహ్మణ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని, తద్వారా అనేక మంది బ్రాహ్మణుల ప్రాణాలు బలిగొన్నారని ఏపీ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఒక్క బ్రాహ్మణునికి కూడా టిక్కెట్ కేటాయించలేదన్నారు.

కానీ వైఎస్సార్ సీపీ నలుగురికి 2019లో సీట్లు ఇచ్చిందని, అందులో ఓడినవారికి విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా కూడా ఇచ్చి గౌరవించిందన్నారు. 18 మందికి కార్పొరేటర్లుగా, ఆరుగురికి ప్రభుత్వ సలహాదారులుగా, సివిల్ సప్లయిస్, పోలీసు సంక్షేమ కార్పొరేషన్, హస్తకళల కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా కేటాయించారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వేల ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు నిధులు కేటాయించి బ్రాహ్మణ కుటుంబాలపై ఆప్యాయతను చాటారన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తామంటున్న చంద్రబాబు 2014–2019 వరకు రూ.500 కోట్లు కేటాయిస్తామని చెప్పి ఇచ్చింది కేవలం రూ.230 కోట్లు మాత్రమే అన్నారు. కానీ నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే రూ.770 కోట్లు కేటాయించారన్నారు. కరోనా సమయంలో 35 వేలమంది అర్చకులకు కరోనా భృతి మంజూరు చేశారన్నారు. విజయవాడ వన్‌టౌన్ పరిధిలో 30 ఆలయాలను ధ్వంసం చేసిన చంద్రబాబు నేడు వెయ్యికాళ్ల మండపాన్ని నిర్మిస్తామని చెబుతుండడం హాస్యాస్పదమన్నారు. హిందూ దేవాలయాల్లో వంశ పారంపర్యంగా లభించే అర్చకత్వానికి వయోపరిమితిని కేటాయించి రిటైర్‌మెంట్‌ను చంద్రబాబు ప్రకటిస్తే జగన్‌మోహన్‌రెడ్డి జీవో నంబర్ 76 తీసుకొచ్చి పునరుద్ధరించారన్నారు. అర్చకులకు టీడీపీ ప్రభుత్వంలో 50 శాతంతో కూడిన హెల్త్ కార్డులు ఉంటే నేడు పూర్తిగా ఉచితంగా హెల్త్ కార్డులు మంజూరు చేశారన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి వైఎస్సార్ సీపీ చేసిన కృషిని గుర్తించి బ్రాహ్మణులంతా మే 13న సత్తాచాటి వైఎస్సార్ సీపీ గెలుపులో ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. కార్పొరేటర్ ఆదిపూడి గిరిజాశంకర శాండిల్య మాట్లాడుతూ ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి బ్రాహ్మణులకు నిత్యం అండగా ఉన్నారన్నారు. గతంలో 50 మంది బ్రాహ్మణులకు ఇంటిపట్టాలు ఇస్తే, ఇటీవల 500 మందికి పైగా ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు 40 గదుల స్థలం కేటాయింపు, పీవీ నరశింహారావు విగ్రహం ఏర్పాటు, రూ.2 కోట్లతో కృష్ణశిలతో శివాలయం నిర్మాణం, ప్రకాశంపంతులు విగ్రహంతోపాటు మంగమూరు రోడ్డుకు ప్రకాశం పంతులు మార్గ్‌గా నామకరణం చేయడం ద్వారా బ్రాహ్మణులకు అండగా ఉంటున్నారన్నారు. మరో కార్పొరేటర్ నీలంరాజు సరోజ మాట్లాడుతూ ఈనెల 5న ఉదయం 10 గంటలకు స్థానిక శంకర నారాయణ కళ్యాణ మండపంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ ప్రముఖులు జ్వాలాపురం శ్రీకాంత్, కాశీభట్ల

సాయినాథ్‌శర్మ, తాడేపల్లి విజయకృష్ణ, కోన రఘుపతితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శిద్దా రాఘవరావు తదితరులు హాజరవుతారన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. బ్రాహ్మణ సంఘం నాయకులు దామరాజు క్రాంతికుమార్, పోలూరి జ్వాలాపతి, అంజిబాబు, ఉప్పుగుండూరి శ్రీనివాస్, మైనంపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాపురంలో టీడీపీకి భారీ గండి

- వైఎస్సార్ సీపీలో చేరిన 35 కుటుంబాలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: మండలంలోని వీరభద్రాపురంలో టీడీపీకి భారీ గండి పడింది. గ్రామంలో టీడీపీ వర్గానికి చెందిన బలమైన నాయకులతో పాటు 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. పుల్లలచెరువు మండలంలోని ఆర్ ఉమ్మడివరానికి చెందిన ఐదుగురు టీడీపీ సానుభూతిపరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాటిపర్తి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ప్రజలు మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసపూరితంగా ఉందన్నారు. చంద్రబాబు 2014 సమయంలో ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కూటమిలో ఉన్న బీజేపీ నాయకులు కూడా ఆ మేనీఫెస్టో ప్రతులను తాకేందుకు కూడా ఇష్టపడటం లేదన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలనికోరారు. వీరభద్రాపురం మాజీ సర్పంచ్ బెల్లంకొండ బుజ్జిబాబు,మాజీఉపసర్పంచ్ పోలెబోయిన శివయ్య, పి.శివప్రసాద్, పి.గురుబాబు, నార్లగడ్డ పెద్దన్న, మాచుపల్లి నాగరాజు, ఎం.చిన్నయ్య, సుబ్బారావు, కొలికి సుబ్బయ్య, బొడ్డు వెంకటనారాయణ, బి.చిన్న బాలగురవయ్య, బి.పెద్దబాలగురవయ్య, వి.శ్రీనులతో పాటు 30కుటుంబాలు, పుల్లలచెరువు మండలంలోని ఆర్. ఉమ్మడివరంకు చెందిన పిన్నెంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీను, రామారావులతోపాటు 5 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, కె.ఉమామహేశ్వరరెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, వెన్నా మోహన్‌రెడ్డి, డి.బాదర్‌రెడ్డి, డి.శ్రీనివాసరెడ్డి, ఎం.ఎల్లయ్య, కె.ఆదినారాయణరెడ్డి, వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

70 శాతం పింఛన్ల పంపిణీ

ఒంగోలు టౌన్: జిల్లాలో ఒకటో తేదీ రాత్రికి 48,700 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ వసుంధర తెలిపారు. సచివాలయం వద్దకు వచ్చి పింఛన్లు తీసుకునే అవకాశం లేని వారికి ఇంటి వద్దే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఇలాంటి వారు జిల్లాలో 69,918 మంది ఉండగా బుధవారం రాత్రికి 48,700 మందికి పింఛన్లు అందజేశామన్నారు. అలాగే మిగిలిన 2,22,607 మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం జిల్లాకు 87.49 కోట్లు విడుదల చేసిందని తెలిపారు.

కొండపిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..!



సుంకిరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

- వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్
- సుంకిరెడ్డిపాలెంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం

పొన్నలూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓటేసి తనను గెలిపిస్తే కొండపి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని సుంకిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేదవానికి మరింత మేలు జరుగుతుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలన వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడ్డాయన్నారు. జగనన్న పాలనలో పేద, మధ్య తరగతి వారు సుఖంగా జీవిస్తుంటే చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయని చంద్రబాబు, మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి రాష్ట్రంలో తిరుగుతూ మోసపూరిత హామీలు ఇస్తున్నారని మంత్రి సురేష్ అన్నారు.

కొండపిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలి...

రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి కొండపి అభివృద్ధికి ఏమాత్రం పని చేయలేదన్నారు. కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేసి వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేయాలని మంత్రి సురేష్ కోరారు. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికీ తిరిగి జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలు ముగిసే వరకే ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ లెక్కల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి, దాసరి రవి, నవులూరి మధు, మన్నెం చిన వెంకటేశ్వర్లు, ముళ్ళమూరి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మీ సేవకుడిని..ఆదరించండి

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



చింతగుంపల్లి మహిళలతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

పీసీపల్లి: నేను మీలో ఒకడిని..ఆదరించండి..అందరికీ అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తురకపల్లి, గుంటుపల్లి, ఎస్సీపాలెం, మెట్లవారిపాలెం, శంకరాపురం, పెదయిర్లపాడు, పిల్లివారిపల్లి, చింతగుంపల్లి, వితలాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత ఇంటికి వెళ్లి ఐదేళ్ల సీఎం జగన్ సంక్షేమ పాలనను వివరించి మళ్లీ అవకాశమిస్తే చేసే సంక్షేమాన్ని వివరిస్తూ ప్రతి ఒక్కరికి మేనిఫెస్టోను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబులా బూటకపు హామీలు ఇచ్చే వ్యక్తి సీఎం జగన్ కాదని ఒక్కసారి మేనిఫెస్టోలో హామీ ఇస్తే ఎంత కష్టమొచ్చినా నెరవేర్చుతారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చేవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. తొలుత ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్న, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోలు జయరామిరెడ్డి, పర్చూరి రమేష్, లక్ష్మీరెడ్డి, మహేష్ నాగ్, మూలె కొండారెడ్డి, భాస్కర్‌బాబు, భూమిరెడ్డి కొండారెడ్డి, యూత్ నాయకులు మేకల మాల్యాద్రి యాదవ్, బోగాల మాలకొండారెడ్డి, కోండ్రు నరసింహారావు, కో ఆప్షన్ కరీమ్ బాయ్, నజీర్ బాషా, మూలె నారాయణ రెడ్డి, బ్రహ్మారెడ్డి, దేవండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సార్వభౌమునిగా చెన్నకేశవుడు



భారీ భక్తజనసందోహం మధ్య సాగుతున్న రథోత్సవం(ఇన్‌సెట్‌లో) స్వామివారు



గజ వాహనంపై సార్వభౌమునిగా చెన్నకేశవ స్వామి, పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున గజోత్సవంపై సార్వభౌమ అలంకారంలో చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు చేశారు. చెన్నకేశవస్వామి విద్యుద్దీపకాంతుల మధ్య గజవాహనంపై స్వామి ఊరేగింపు కనులపండువగా సాగింది. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నగరోత్సవంలో ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు దంపతులు, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ జి.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు హరిహరరావు, నాదెళ్ల సుబ్రహ్మణ్యం, యక్కలి కాశీవిశ్వనాథం, గుంటక సుబ్బారెడ్డి, వీరారావు, దాసరి వెంకటేశ్వర్లు, ప్రముఖులు, భక్తులు, ఉభయదాతలు పాల్గొన్నారు. ఉత్సవమూర్తుల ముందు నిర్వహించిన నృత్యాలు, వేషధారణలు, కోలాటం ఆకట్టుకున్నాయి.

జై చెన్నకేశవ... జై జై చెన్నకేశవా....

శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం అశేష జనవాహిని మధ్య కన్నులపండువగా సాగింది. వేలాది భక్తులు స్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులు జై చెన్నకేశవ... జై జై చెన్నకేశవా.... గోవిందా నామస్మరణలతో స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రథోత్సవం ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ బాల సుందరరావు ఆధ్వర్యంలో సీఐ ఆవుల వెంకటేశ్వర్లుతో పాటు ఐదుగురు సీఐలు, ఎస్సైలు రెహమాన్, వెంకటేశ్వరనాయక్‌లతో పాటు 18 మంది ఎస్సైలు, 200 మంది కానిస్టేబుల్స్, స్పెషల్‌పార్టీల పోలీసులు భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రథోత్సవంలో అపశృతి

పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం సందర్భంగా అపశృతి చోటుచేసుకుంది. స్వామి ఉత్సవాన్ని తిలకించేందుకు పాతబస్టాండ్‌లోని పాతబిల్డింగ్ పైకి భక్తులు ఎక్కారు. పరిమితికి మించి భక్తులు ఉండటంతో ముందుభాగం కూలింది. ప్రమాదంలో విద్యానగర్‌కు చెందిన అడ్డగిరి రామారావు కుమారుడు త్రినేశ్వర్, ఎస్ కృష్ణ కుమారుడు రాహుల్‌కు గాయాలయ్యాయి. వీరిని పట్టణంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఎస్సై అబ్దుల్ రెహమాన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వైద్యశాలకు వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



పార్టీ కుండువాలు కప్పుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: టీడీపీకి చెందిన 8 కుటుంబాల వారు బుధవారం మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మూలగుంటపాడు పంచాయతీ పానుగోటివారిపాలెం, సింగరాయకొండ పంచాయతీ సుందర్ నగర్‌కు చెందిన టీడీపీ సానుభూతిపరులు పార్టీలో చేరగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, పార్టీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వారికి పార్టి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కొండపి గడ్డపై పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ వైద్య విభాగం రాష్ట అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, మిరియం సుధాకర్, ఆదాం, కొడవల మణి, పామర్తి మాధవరావు, మసనం వెంకట్రావు, పసుపులేటి శ్రీనివాసులు, చుక్కా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



ఇలపావులూరు టీడీపీ నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



ఒంగోలు 8వ డివిజన్ టీడీపీ నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- ఇలపావులూరులో టీడీపీ నుంచి చేరిన వారిని ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): చీమకుర్తి మండలంలోని గ్రామాల్లో టీడీపీ నుంచి జోరుగా వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఇలపావులూరు గ్రామ టీడీపీ నాయకులు బోడిపగ బుచ్చయ్య, బొడిపగ సుబ్బు, మంద రూబెన్, గుంజి అశోక్, బోడిపోగ కోటయ్య, ఏ ప్రభుదాసు కుటుంబాలు స్వచ్ఛందంగా టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని, మనమంతా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుబ్బు, కోటయ్య, అఖిల్, వెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు 8వ డివిజన్‌లో టీడీపీకి భారీ షాక్...

- మాజీ కౌన్సిలర్‌తో పాటు 50కిపైగా కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి...
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన వైఎస్సార్ సీపీ యువనాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: నగరంలోని 8వ డివిజన్‌లో టీడీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ మాజీ కౌన్సిలర్ సంద్రపాటి నీరజతో పాటు 50కిపైగా కుటుంబాలు బుధవారం స్థానిక బాలినేని నివాసానికి చేరుకుని వైఎస్సార్ సీపీ యువనాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో పార్టీ కండువాలు వేసుకున్నారు. సంద్రపాటి రాకేష్, రెస్సీ, పి.బబ్లు, సీహెచ్ మణి, జె.మనోజ్, సీహెచ్ మనోజ్, పుష్పమ్మ, ఎస్.సుధాకర్ మరో 50 మంది కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గెలుపుకోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. పేదల పార్టీని గెలిపించుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనే విషయం మరువరాదన్నారు. అనంతరం పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పథకాల ద్వారా తాము లబ్ధిపొందామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో తమకు ఎటువంటి పథకాలు అందలేదని, చివరకు డ్వాక్రా రుణాలు కూడా మాఫీ కాలేదని తెలిపారు. కానీ, నేడు సంక్షేమ పథకాలు తమ ఇంటివద్దకే వస్తున్నాయన్నారు. అందుకే స్వచ్ఛందంగా తాము వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యేగా వాసన్నను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దామా సుబ్బారావు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసుమర్తి గోపీచంద్, హరిదాసుల క్రాంతికుమార్, కాళహస్తి నెహమ్యా, పత్రా మోజెస్, తాళ్ల గిఫ్ట్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య దంపతులు
- త్రోవగుంటలో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



త్రోవగుంటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు రూరల్: రాష్ట్రంలోని పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంని చేయాలని ఆ పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య దంపతులు పిలుపునిచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. త్రోవగుంటలో బుధవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలతో బాలినేని శ్రీకావ్య ముఖాముఖి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి, శ్రీకావ్య మాట్లాడుతూ కోటీ అరవై లక్షల రూపాయలతో త్రోవగుంటలో అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్లకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి సంవత్సరంలోగా ప్రారంభించారన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా హైస్కూలు రీ-మోడలింగ్ పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయిందన్నారు. మహిళలకు ఎన్నో పథకాలు అమలు చేశారని చెప్పారు. బాలినేనిని మళ్లీ ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సామ్రాజ్యంప్రభాకర్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు కట్టా గోపి, కట్టా సాంబశివరావు, మదన్‌మోహన్, ఎస్సీ నాయకులు రవి, సుబ్బు, మండల, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



కింద కూర్చుని మహిళలతో మాట్లాడుతున్న బాలినేని శ్రీకావ్య

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని సతీమణి శచీదేవి
- ఒంగోలు 10వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం



10వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో బాలినేని శచీదేవికి హారతిస్తున్న మహిళలు

ఒంగోలు సిటీ: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి తెలిపారు. మహిళలతో మమేకం-స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 10వ డివిజన్‌లోని కొప్పోలులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణుని ఆలయంలో శచీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, హారతులతో ఆమెకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శచీదేవి కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించిన పథకాల గురించి వివరించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో 10వ డివిజన్‌లో రూ.4.5 కోట్లతో డ్రైనేజీలు, ఫిల్టర్‌బెడ్లు, సీసీ రోడ్లు, పార్కు వంటివి నిర్మించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గాంధీనగర్‌లో రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాలు, రూ.16 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మించినట్లు తెలిపారు. అలాగే అంబేడ్కర్ నగర్‌లో రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మించినట్లు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. 10వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బాలినేని శ్రీనివాసరెడ్డికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, నాయకులు కొప్పుల సీతారామయ్య, జమ్ము రత్తయ్య యాదవ్, కమ్మ సురేష్, షేక్ మస్తానయ్య, షేక్ శ్రీనుబాషా, ఎ.వెంకటరావు, ఎ.అర్జున్, జి.రాజేంద్ర, కె.వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7వ డివిజన్‌లో...

ఒంగోలు టౌన్: గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, ప్రస్తుత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా తప్పనిసరిగా నెరవేరుస్తారని బాలినేని శచీదేవి తెలిపారు. బుధవారం నగరంలోని 7వ డివిజన్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మమ్మ దేవాలయం నుంచి చాకలివారి వీధి, దారావారివీధి, తంగెళ్ల ఖాశీం వీధుల్లో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందించి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఒంగోలు నగరంలో బాలినేని చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఒంగోలు నగరంలో 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారందరికీ 9 నెలల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. అందుకోసం రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 6వ డివిజన కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, 7వ డివిజన్ అధ్యక్షుడు షేక్ జఫరుల్లా, కో ఆర్డినేటర్ బొమ్మినేని మురళి, సీనియర్ నాయకులు కొల్లూరి శ్రీనివాసరావు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్‌మీరా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేంద్ర, కురుగంటి శ్రీకాంత్, షేక్ మస్తాన్‌వలి, విష్ణు చౌదరి, షేక్ మీరావలి, పళ్ల హరి, ఆవుల వరుణ్, సుల్తాన్, వాసు, షామీర్, హైదరాలి, కరీముల్లా, హుసేన్, రియాజ్, షామీర్, నాగరాజు, మస్తాన్ లడ్డూ, కరీముల్లా దుర్గ, రాజేష్, మెహమ్మద్, బద్రీ, కోపర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైవీ పుట్టినరోజు వేడుకలు

చీమకుర్తి: రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలను చీమకుర్తి క్రిస్టియన్‌పాలెంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ఆధ్వర్యంలో స్థానిక చిన్నారులు, మహిళలకు పండ్లు పంపిణీ చేసి వైవీ సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటిబండ్ల శారద, పాటిబండ్ల రాజేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ గంగయ్య

114 మద్యం బాటిళ్లు పట్టివేత


ఒంగోలు సబర్బన్: వాహనాల తనిఖీల్లో భాగంగా టంగుటూరు మండలం జమ్ములపాలెంలో అనధికారిక మద్యం బాటిళ్లను ఎస్ఈబీ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఈబీ సీఐ సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఎఫ్ఎస్‌టీ టీమ్ సిబ్బందితో పాటు ఒంగోలు ఎస్ఈబీ స్టేషన్ సిబ్బంది ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. ఆరు కార్లలో గోవాకు చెందిన నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లు 114 పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని 9 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఈబీ ఎస్సై గీత పాల్గొన్నారు.



పట్టుకున్న మద్యం బాటిళ్లతో ఒంగోలు ఎస్ఈబీ అధికారులు

9న మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 9వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరుకావాలని కోరారు.



రాష్ట్రంలో నిషేధంలో ఉన్న మద్యాన్ని 'మంగళ'వాయిద్యాలు మోగించి స్వాగతించింది ఎవరు?
అన్న ఎన్టీఆర్‌కే కాదు.. ఆయన ఆశయానికి వెన్నుపోటు పొడిచింది ఎవరు?
రాజగురువు రామోజీతో గొంతు కలిసి 'సీసా'పద్యాలు పాడింది ఎవరు?
విచ్చలవిడిగా మద్యం దుకాణాలు తెరిచి, బెల్ట్ షాపులను ప్రోత్సహించింది ఎవరు?
ఆ కా'మందు'.. నారా చంద్రబాబే అని ఊహ తెలిసినవారంతా చెబుతారు
చంద్రబాబు ఏలుబడిలో కూలిపోయిన కాపురాలు, కన్నీటి కాసారాలైన సంసారాలను మరిచిపోయి'నారా'?
రాష్ట్రాన్ని 'నిషా' మైకంలోకి నెట్టి.. బడుగుల బతుకుల్లో 'మందు'పాతర పెట్టి..
ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన 'సారా'సుర పాలనను మరిచి'నారా'?
దశలవారీగా మద్యం షాపులు తగ్గించి, ధరలు షాక్ కొట్టేలా చేస్తామని
వైఎస్ జగన్ చెప్పిన మాటను అధికారంలోకి వచ్చాక ఆచరణలో పెడితే..
పచ్చ మైకంలో గెంతులేసింది ఎల్లో మీడియా కాదా? కుటుంబాల్లో చిచ్చుపెడుతున్న
మద్యాన్ని మరింత అందుబాటులోకి తెస్తామని నిత్యం ఊదరగొడుతున్న
టీడీపీ, జనసేన నాయకులు సమాజానికి ఏం సందేశమిస్తున్నట్టు?



ఏడాది క్రితం రూ.2.40 కోట్ల విలువైన మద్యాన్ని రోలర్‌తో ధ్వంసం చేసిన జిల్లా పోలీసులు

టీడీపీ జమానాలో మద్యం విక్రయాలు		
ఏడాది	మద్యం(కేసుల్లో)	బీర్లు(కేసుల్లో)
2015-16	1861969	957772
2016-17	1762896	934229
2017-18	1893628	1179909
2018-19	1986891	1492426
మొత్తం	75,05,384	45,64,336
వైఎస్సార్ సీపీ పాలనలో..		
ఏడాది	మద్యం(కేసుల్లో)	బీర్లు(కేసుల్లో)
2019-20	1508530	576945
2020-21	1610453	367575
2021-22	1834936	516028
2022-23	2231767	583812
మొత్తం	7185686	20,44,360

నోట్ : ఇవి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిక గణాంకాలు

తాగుబోతు రాతలేల?

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: బెల్ట్ షాపుల నిషేధంపై రెండో సంతకం చేస్తా అని 2014 ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన చంద్రబాబు.. గద్దెనెక్కిన తర్వాత ఆ హామీని అటకెక్కించిన సంగతి ప్రజలు మరిచిపోలేదు. 'బాధలు మరిచిపోవాలంటే రోజూ సాయంత్రం ఓ పెగ్గేయాలి. మనవాళ్లకు పెగ్గేస్తే సరిపోదు. ఫుల్ బాటిల్ లేపేయాల్సిందే. అయ్యప్ప మాలలు వేసుకోవడం వల్ల మద్యం ఆదాయం పడిపోతోంది' అని నిస్సిగ్గుగా మాట్లాడింది కూడా చంద్రబాబే. ఆ మందు'బాబు'ను మళ్లీ గద్దెనెక్కించేందుకు డ్రామోజీ పత్రిక అసిధార వ్రతానికి పూనుకుంది. మద్యం విక్రయాలపై నిజాలకు పాతరేసి కాకి లెక్కలతో ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేసింది.

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నూతన పాలసీని తీసుకొచ్చి ప్రభుత్వమే మద్యం విక్రయించేలా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తద్వారా మద్యం అమ్మకాల్లో అప్పటి వరకు సాగిన దందాకు అడ్డుకట్ట వేసి రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూరేలా చేశారు. కానీ, అక్రమ సంపాదన ఒక్కసారిగా ఆగిపోవడంతో టీడీపీ నేతలకు కంటగింపుగా మారింది. కల్తీ మద్యం, అక్రమాలు అంటూ కల్లు తాగిన కోతుల్లా టీడీపీ నేతలు చేసిన విమర్శలను ఎల్లో మీడియా భుజానికెత్తుకుంది. గొలుసు దుకాణాలు, మద్యం ఆదాయం అంటూ నోటికొచ్చిన అంకెలేసి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోంది.

అక్రమార్కులపై ఉక్కుపాదం

జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వివిధ సందర్భాల్లో పట్టుబడిన 2.14 కోట్ల విలువైన మద్యాన్ని ఏడాది క్రితం అప్పటి ఎస్పీ మలికాగర్గ్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మరోవైపు 97 గ్రామాలను నాటుసారా రహితంగా తీర్చిదిద్దింది. ప్రత్యేకంగా సెబ్ ఏర్పాటు చే నాటు సారా స్థావరాలు, మద్యం విక్రయ కేంద్రాలపై దాడులకు దిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నాలుగేళ్లలో మొత్తం 180 నాటుసారా కేసులు నమోదయ్యాయి. 504 మందిని అరెస్టు చేసి 42 వాహనాలను సీజ్ చేశారు. తయారు చేస్తున్న సారా బట్టీలను, 2,63,310 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. మొత్తం 5,227 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నల్ల బెల్లం అమ్ముతున్న 107 మంది వ్యాపారులను కూడా అరెస్టు చేశారు. ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్టు కింద ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. నలుగురిని గ్రామ బహిష్కరణ చేశారు.

2014లో గద్దెనెక్కగానే చంద్రబాబు చేసిన రెండో సంతకం 'బెల్ట్ షాపుల నిషేధం'పైనే. కానీ, ఒక్క బెల్ట్ షాపు కూడా తొలగించలేదు సరికదా టీడీపీ నాయకులే విచ్చలవిడిగా మద్యం విక్రయించారు. దుకాణాల పక్కనే పర్మిట్ రూమ్‌లు తెరిచి, అర్ధరాత్రి వరకు విక్రయాలు జరిపి పచ్చని కాపురాల్లో చిచ్చురేపారు. 2014-19 మధ్య జిల్లాలో అధికారికంగా 320కి పైగా మద్యం దుకాణాలు, 30కి పైగా బార్లకు అనుమతిచ్చారు. వైఎస్సార్ సీపీ

గతం మరిచి 'లెక్క'సెక్కాలెందుకు?

ప్రభుత్వంలో మద్యం షాపులు 267, బార్లు 32 అంటే టీడీపీ జమానా కంటే తక్కువ.

2014లో 18.5 లక్షల కేసుల మద్యం, 9.5 లక్షల కేసుల బీర్లు విక్రయించిన చంద్రబాబు ప్రభుత్వం.. 2019లో గద్దె దిగేనాటికి 19986 లక్షల కేసుల మద్యం, 14.32 లక్షల కేసులకు పైగా బీర్లను ప్రజలతో తాగించింది. 2014-19 మధ్యలో 93 లక్షల కేసుల మద్యం, 55 లక్షల కేసులకు పైగా బీర్లు విక్రయించినట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. టీడీపీ జమానాతో పోలిస్తే వైఎస్సార్ సీపీ పాలనలో 3.19 లక్షల కేసుల మద్యం, 20 లక్షల కేసుల బీర్లు తక్కువగా విక్రయించారు. ఈ లెక్క చూస్తే తెలిసిపోతోంది ఎవరి హయాంలో మద్యం ఏరులై పారిందో. టీడీపీ ఐదేళ్ల పాలనలో మద్యం ఆదాయం రూ.6300 కోట్లు కాగా, గత ఐదేళ్లలో రూ.8 వేల కోట్లు(ముందే చెప్పినట్లు ధర పెంచడం వల్ల) వచ్చింది.

పరివర్తనతో 150 మందికి ఉపాధి

దశాబ్దాలుగా సారానే వృత్తిగా చేసుకుని జీవిస్తున్న వారిలో మార్పు తెచ్చేందుకు జిల్లా పోలీస్ శాఖ 'పరివర్తన 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలు సాధించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా నాలుగేళ్లలో సారాకు సంబంధించి 1400 మంది నిందితులను గుర్తించి అవగాహన కల్పించడంతోపాటు అనేక మందిని బైండోవర్ చేశారు. పద్ధతి మార్చుకోని వారిపై ప్రివెంటివ్ డిటెక్షన్(పీడీ) యాక్టు ప్రయోగించారు. కొంత మందిని గ్రామ బహిష్కరణ కూడా చేశారు. సారా రక్కసి నుంచి విముక్తి పొందిన 150 మందికి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించారు. వ్యవసాయంతోపాటు గొర్రెలు, మేకలు, గేదెల పెంపకం, ఆటోలు, బుట్టల అల్లకం తదితర ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయించారు.



మార్కాపురం : రాయవరం వద్ద నిర్మాణ దశలో మెడికల్ కాలేజీ భవనం



మార్కాపురంలో నూతనంగా నిర్మించిన అర్బన్ పీహెచ్‌సీ



పొదిలిలో సుమారు రూ.60 లక్షలతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం

మార్కాపురం.. వృద్ధి పథం

నియోజకవర్గ ముఖ చిత్రం మార్కాపురం

మార్కాపురం: పశ్చిమ ప్రకాశం ముఖద్వారమైన మార్కాపురం వృద్ధి పథంలో దూసుకెళ్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల చేయడంతో నియోజకవర్గంలో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కింది. సంక్షేమ పథకాలు పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో కరోనా మిగిల్చిన నష్టాలను సైతం ఎదుర్కోగలిగారు. వైద్య కళాశాల నిర్మాణంతో డివిజన్ కేంద్రమైన మార్కాపురం పశ్చిమ ప్రకాశానికే తలమానికం కానుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి జిల్లా వైద్యశాలను అభివృద్ధి చేయడంతోపాటు వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచడంపై పేదల్లో హర్షం వ్యక్తమవుతోంది. గృహాల నిర్మాణం, విద్యాభివృద్ధి, కనీస మౌలిక వసతుల కల్పనకు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం చేసిన కృషి ప్రజల ప్రశంసలందుకుంటోంది.

వైద్యం ఉన్నతం

మార్కాపురంలోని జిల్లా వైద్యశాలలో మెడికల్ విద్యార్థుల కోసం 420 బెడ్లు సిద్ధం చేస్తున్నారు. తద్వారా మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లోని సుమారు 6 లక్షల మంది ప్రజలకు కార్పోరేట్ వైద్యసేవలు ఉచితంగా అందనున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో కేవలం 7 మంది డాక్టర్లే ఉండగా ప్రస్తుతం 57 మంది సేవలందిస్తున్నారు. రూ.8 కోట్లతో అదనపు బెడ్లు ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేశారు. నర్సింగ్ కాలేజీ, కిడ్నీ రీసెర్చ్ సెంటర్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. నియోజకవర్గంలోని గ్రామాల్లో 46 హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు.



తర్లుపాడు మండలం సీతానాగులవరంలో సేవలందిస్తున్న గ్రామ సచివాలయం



పొదిలి పాఠశాలలో నూతన బెంచీలు



మార్కాపురం : పెద్దయాచవరంలో 2.50 కోట్లతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్



సరికొత్తగా కొనకనమిట్ల హైస్కూల్



అభివృద్ధి పనుల అనంతరం ఒంగోలు-కర్నూలు హైవే

పశ్చిమాన రాచ'బాట'లు

మార్కాపురం నియోజకవర్గంలో 18.89 కోట్ల రూపాయలతో వివిధ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. హై ఇంపాక్టు కింద సీయం ప్రత్యేక నిధులు కూడా విడుదలయ్యాయి. గడప గడపలో ప్రజలు అడిగిన రోడ్లను మంజూరుచేసి పనులుకూడా పూర్తిచేశారు. ప్రధానంగా మార్కాపురం మండలంలోని వేములకోట, చింతగుంట్ల మీదుగా హైవేరోడ్డును కలిపే రోడ్డు, బిరుదులనరవ - బొడిచర్ల, కొనకమిట్ల మండలం మునగపాడు నుంచి కొండాయపాలెం రోడ్డు వేశారు. కొనకనమిట్ల నుంచి వయా కాట్రగుంట మీదుగా 6.77 కోట్ల రూపాయలతో నాగంపల్లి వరకూ 13 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరిగింది. తర్లుపాడు మండలంలోని గోరుగుంతలపాడు వయా సూరేపల్లి మీదుగా చెన్నారెడ్డిపల్లి వరకూ 7.19 కోట్ల రూపాయలతో రోడ్డు వేశారు. వీటితో చింతగుంట్ల - ఎల్‌బీఎస్ నగర్, వేములకోట, తర్లుపాడు - కలుజువ్వలపాడు రోడ్డు కూడా పూర్తిచేశారు.



మార్కాపురం మండలంలో నూతనంగా నిర్మించిన వేములకోట రోడ్డు



కొనకనమిట్ల మండలం గొట్లగట్టులో నిర్మించిన సీసీ రోడ్డు

- మెడికల్ హబ్‌గా రూపుదిద్దుకుంటున్న మార్కాపురం
- జిల్లా వైద్యశాల అభివృద్ధిపై సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ
- రాయవరం వద్ద రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం
- నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులు
- పొదిలి, మార్కాపురం పట్టణాలకు తాగునీటి కోసం రూ.77 కోట్లు
- తారురోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులకు రూ.కోట్లు వెచ్చించిన ప్రభుత్వం
- స్వగ్రామంలోనే సచివాలయాలు, ఆర్బీకేల సేవలపై జన హర్షం



ఈ ఏడాదే మెడికోల అడ్మిషన్లు

మార్కాపురం మండలం రాయవరం వద్ద 50 ఎకరాల్లో రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ దశలో ఉంది. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ప్రభుత్వం 100 మెడికల్ సీట్లు కూడా కేటాయించింది.

పొదిలికి రూ.52 కోట్లతో సాగర్ నీరు

పొదిలి పట్టణంతోపాటు సమీప గ్రామాల్లో ఉండే సుమారు 40 వేల మంది ప్రజలకు సురక్షిత సాగర్ నీటిని అందించేందుకు రూ.52 కోట్లతో పైపులైన్లు నిర్మిస్తున్నారు. దర్శి నుంచి సాగర్ నీటిని పైపులైన్ల ద్వారా పొదిలి పెద్దచెరువుకు పంపింగ్ చేసి అక్కడి నుంచి ఇంటింటికీ అందించనున్నారు.




దర్శి సాగర్ కెనాల్ నుంచి పొదిలి పెద్ద చెరువుకు ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్

వెలిగొండతో కరువు దూరం

జిల్లా వరప్రదాయిని వెలిగొండ ప్రాజెక్టును ఈ ఏడాది మార్చి 6న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లో సుమారు 16 లక్షల మందికి తాగునీరు, 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టుతో శాశ్వతంగా కరువు దూరమవుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

మార్కాపురం నియోజకవర్గ సంక్షేమ లబ్ధిదారుల వివరాలు		
పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న అమ్మఒడి	27,906	83.84
జగనన్న వసతి దీవెన	13,665	14.06
జగనన్న విద్యాదీవెన	13,980	31.14
వైఎస్సార్ రైతు భరోసా	33,716	21.32
వైఎస్సార్ యంత్ర సేవ	69	2.38
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	64,090	15.44
వైఎస్సార్ ఉచిత ఇన్‌పుట్ సబ్సిడీ	24,145	33.09
వైఎస్సార్ పింఛన్ కానుక	33,304	293.07
వైఎస్సార్ చేయూత	20,648	53.34
వైఎస్సార్ ఆసరా	34,357	88.95
వైఎస్సార్ బీమా	641	9.21
వైఎస్సార్ కాపునేస్తం	1,409	2.11
జగనన్న చేదోడు	6,975	6.97
వైఎస్సార్ వాహనమిత్ర	4,872	4.87
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,661	2.85
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	8,277	12.41
వైఎస్సార్ కల్యాణమస్తు	934	8.40
వైఎస్సార్ హౌసింగ్	7,486	134.74
జగనన్న తోడు(వడ్డీ)	7,145	71.45
జగనన్న గోరుముద్ద	27,620	25.30
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	24,230	44.25
జగనన్న విద్యా కానుక	29,520	24.25



గొట్టిపడియ డ్యామ్ వద్ద డ్యామ్ నిర్మిస్తున్న ఇన్‌టెక్‌వెల్

ఇంటింటికీ కృష్ణా జలాలు

మార్కాపురం మండలం గొట్టిపడియ వద్ద సుమారు 1200 కోట్ల రూపాయలతో ఇన్‌టెక్‌వెల్ ట్యాంకు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గొట్టిపడియ డ్యామ్ నుంచి కృష్ణా నీటిని ఇంటింటికీ అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పనులు చేపట్టింది. తద్వారా ఉమ్మడి ప్రకాశంలోని 7 నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తీరనుంది. గొట్టిపడియ డ్యామ్ నుంచి 1.95 టీఎంసీల నీటిని ఇందుకోసం కేటాయించారు. 73 కోట్లతో పంప్ హౌస్ నిర్మాణ దశలో ఉంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లోని 1192 గ్రామాలకు వెలిగొండ కృష్ణా జలాలు అందించనున్నారు. 2,800 కిలోమీటర్ల పొడవున పైపులైన్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే మార్కాపురం పట్టణంలో సాగర్ నీటి పైప్‌లైన్లు రూ.25 కోట్లతో నిర్మిస్తున్నారు.

చెంతనే సేవలు

మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో గ్రామ/వార్డు సచివాలయాలు 59, రైతు భరోసా కేంద్రాలు 57 ఏర్పాటు చేశారు. సచివాలయాల్లో 534 రకాల సేవలు అందిస్తుండటం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఆర్బీకేలోనే అందుబాటులో ఉండటంపై ప్రజలు, రైతులు సంతోషం వెలిబుచ్చుతున్నారు.



మార్కాపురం మండలం గజ్జలకొండలో ఆర్‌బీకే సెంటర్

జన గళం

దుస్తుల వ్యాపారం బాగుంది



నేను ఇస్త్రీ బల్ల పెట్టుకుని జీవిస్తున్నా. నా భర్త ప్రైవేట్ ఫ్యాక్టరీలో కూలీ. సాయిలక్ష్మి డ్వాక్రా గ్రూపులో సభ్యురాలిని. సింగరాయకొండ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలిని కూడా. ఇస్త్రీ బల్లపై ఆదాయం రాక ఇబ్బందిగా ఉన్న సమయంలో ప్రభుత్వం వైఎస్సార్ చేయూత పథకం అమలు చేసింది. నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున ఇవ్వడంతో రూ.75 వేలొచ్చాయి. మొదటి విడతలో వచ్చిన డబ్బుతో ఇస్త్రీ బంకులోనే దుస్తుల వ్యాపారం మొదలుపెట్టా. బ్యాంకు రుణం రూ.50 వేలు తీసుకుని తిరిగి చెల్లించా. మరో దఫా బ్యాంకులో రూ.80 వేల రుణం, స్త్రీ నిధి కింద మరో రూ.లక్ష రుణం, చేయూత డబ్బుతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నా. గతంలో ఖర్చులుపోను రూ.4 వేలు మిగిలేవి. చేయూత పథకం వచ్చాక మరో రూ.4 వేలు అదనపు ఆదాయం పొందుతున్నా. తండాలు, ఫైనాన్స్ వాళ్ల దగ్గర అధిక వడ్డీకి అప్పు తీసుకునే బాధ తప్పింది. వైఎస్సార్ చేయూత పథకంతో నా లాంటి ఎంతో మంది మహిళల బతుకులు బాగుపడ్డాయి.

– పాలడుగు ప్రభావతి, చాకలిపాలెం, సింగరాయకొండ

కుటుంబానికి 'చేయూత'



మేము ఎస్టీలం. నాతోపాటు కుటుంబమంతా రోజూ కూలీ పనులకు వెళ్తేనే పూట గడిచేది. జీవితం భారంగా సాగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేయూత పథకం అమలు చేశారు. నేను అర్హురాలిని కావడంతో చేయూత కింద తొలి ఏడాది రూ.18750 ఇచ్చారు. ఆ డబ్బుతో వెదురు బొంగులు, ఈత మెల్లెలు కొనుగోలు చేసి బుట్టలు, తడికలు, గంపలు, జల్లలు తయారు చేసి అమ్ముతున్నా. నెలకు సరాసరిన రూ.20 వేలకు పైగా సంపాదించుకుంటున్నా. చేయూత కింద నాలుగు విడతల్లో వచ్చిన రూ.75 వేలతో మా కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంది.

– ఇట్టా నారాయణమ్మ, పరుచూరివారిపాలెం(పొన్నలూరు)

జీవితానికి భరోసా దొరికింది



నేను దివ్యాంగురాలిని. వైఎస్సార్ ఆసరా కింద నాలుగు విడతలుగా రూ.40 వేల రుణం మాఫీ అయింది. దివ్యాంగుల పింఛను రూ.3 వేలు వస్తోంది. జగనన్న తోడు కింద రూ.10 వేల రుణం, సున్నా వడ్డీ బ్యాంక్ లింకేజ్ గ్రూప్ లోన్ రూ.లక్ష తీసుకున్నా. ఎన్‌జీఓ సంస్థల సాయంతో ఏపీఎం పిచ్చయ్య ట్రై సైకిల్ ఇప్పించడంతో నా జీవితానికి భరోసా దొరికింది. ప్రభుత్వం అందించిన సాయంతో టైలరింగ్‌తో పాటు ట్రైసైకిల్‌పై గ్రామంలో తిరుగుతూ చీరల వ్యాపారం చేసుకుంటూ జీవితాన్ని చక్కదిద్దుకున్నా. కుటుంబ సభ్యులకు భారం కాకుండా జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు మనోధైర్యాన్ని ఇచ్చాయి.

– షేక్ ఖాశింబీ, తుమ్మలచెరువు(తర్లుపాడు)